క్లుప్తంగా

సన్మానం



భూపాలపల్లి రూరల్: జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారినిగా బాధ్యతలు చేపట్టిన జెడ్పీ సీఈఓ విజయలక్ష్మిని సోమవారం తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ జిల్లా సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లం విజయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, నాయకులు దేవేందర్, సయ్యద్ ఇర్ఫాన్, హుస్సేన్, నేతాజీ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



కాటారం: మండలంలోని గంగారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. అధ్యక్షుడిగా చీర్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా జిల్లెల మహేశ్, ప్రధాన కార్యదర్శిగా భూక్యా దశరత్‌నాయక్, కార్యదర్శిగా గుర్రాల నరేశ్, కోశాధికారిగా దాసరి రాజయ్య, అధికార ప్రతినిధిగా నీలాల రాజయ్య, సంయుక్త కార్యదర్శిగా రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా చీర్ల దామోదర్, రమేశ్, తిరుపతి, శ్రీనివాస్, రాజబాబు, రమేశ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు మండల అధ్యక్షుడు నియామక పత్రం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేశ్, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, సర్పంచ్ తెప్పెల దేవేందర్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



పలిమెల: మండలంలోని దమ్మూరు గ్రామ పంచాయతీలోని నర్సరీని ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రతి రోజు మొక్కలకు మూడు పూటలు నీటిని పెట్టాలన్నారు. మొక్కల్లో వచ్చే కలుపును ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధన్, తదితరులు పాల్గొన్నారు.

చేయూత

వెంకటాపురం(కె): మండల కేంద్రానికి చెందిన బెజవాడ ప్రసాద్, డెక్క నరసింహారావు, వంకా వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1995–96 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాలకు చేయితనందించారు. ఈ మేరకు సోమవారం బాధిత కుటుంబాలకు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఒక్కొ కుటుంబానికి రూ.25 వేల చొప్పున రూ.75 వేలను అందజేశారు. బాలసాని వేణు, రామకృష్ణ, తోట శ్రీను, జెజ్జరి సుదర్శన్, రాంబాబు, మల్లికార్జున్ ఉన్నారు.

కంకర కష్టాలు తీరేదెప్పుడో?

- నాలుగు నెలలుగా కంకర రోడ్డుపై నుంచే ప్రయాణం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, రైతులు
- పట్టించుకోని పాలకులు, కాంట్రాక్టర్



కంకర పోసి వదిలేసిన రేపాక-కనిపర్తి రోడ్డు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రేపాక -కనిపర్తి గ్రామాల మధ్య రోడ్డుకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో ఏడు కిలో మీటర్ల మేర రోడ్డు వెడల్పు, మరమ్మతుల పేరుతో నాలుగు నెలల క్రితం కాంట్రాక్టర్ పనులను చేపట్టి కంకర పోసి వదిలేయడంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రయాణికుల నరకయాతన...

రేగొండ, చిట్యాల మండలంలోని పలు గ్రామాల వాహనదారులు పరకాలకు వెళ్లేందుకు రేపాక నుంచి వెళ్తుంటారు. రేపాక నుంచి కనిపర్తి వరకు రోడ్డు మరమ్మతులో భాగంగా గత నాలుగు నెలల క్రితం కంకర పోసి వదిలివేయడంతో వాహనదారులు ప్రమాదాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రేపాక -కనిపర్తి గ్రామాల రైతులు నిత్యం తమ పంట పొలాల్లోకి వెళ్తూ కంకర రోడ్డులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు నెలలుగా నరకయాతన అనుభవిస్తున్నా పాలకులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకుని రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేలా చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

పాలకులు పట్టించుకోవాలి



రోడ్డు నిర్మాణం కోసం కంకరపోసి వదిలేయడంతో నిత్యం ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకర లేకుండా పాత రోడ్డు ఉన్నా బాగుండేది. ఇప్పటికైనా పాలకులు పట్టించుకోని కాంట్రాక్టర్‌చే పనులు చేపించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

- పొనగంటి మధూకర్, రేపాక

కంకరతో ఇబ్బందులు



నాలుగు నెలలుగా పాలకుల పట్టింపు లేకనే రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్ చేపట్టడం లేదు. నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌కు ఇంకా సమయం ఉన్నా, కంకరతో ప్రజలు ఇబ్బందులు అంతా ఇంతా కాదు. అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలి.

-కొక్కొరకొండ సుమన్, రేపాక

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ ఆడుతున్న గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సీసీపీఎల్ క్రికెట్ క్రీడోత్సవాలను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు రూ.60వేల ప్రైజ్ మనీ అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడ నిర్వహణ అధ్యక్షుడు చింతల మహేందర్, సీఆర్‌పల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీకృష్ణ, ఎంపీటీసీ దబ్బెట అనిల్, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు చిలుకల రాయకోంరు, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, సర్వ శరత్, మొలుగూరి కుమార్, బుర్ర శ్రీనివాస్, క్రీడా కమిటీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో జీఎస్సార్

మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సీ) గ్రామంలోని మసిదులో సోమవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్లింలు రాజ్‌మహ్మద్, దబ్బెట అనిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

చిట్యాల: కబ్జాదారుల నుంచి కోనేటి చెరువుకు సంబంధించిన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని మండలంలోని నైన్‌పాక గ్రామస్తులు, పాలకవర్గ సభ్యులు అధికారులను కోరారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అధికారుల అండదండలతో ఐదు సంవత్సరాల క్రితం పాడిశెట్టి కమల అనే మహిళ కోనేరుకు సంబంధించిన ప్రభుత్వ అసైన్డ్ భూమిని పట్టా చేసుకుంది. దీంతో అట్టి భూమిని కమల కూతురు సుజాత అమ్మేందుకు ప్రయత్నం చేస్తుంది. ఈ మేరకు ఇతరులకు కొంత అమ్మేందుకు సోమవారం ముగ్గు పోస్తుండగా సర్పంచ్ తోట్ల లక్ష్మీ ఐలయ్య, ఉప సర్పంచ్ రజిత, పాలకవర్గం సభ్యులు, సిబ్బంది అడ్డుకుని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ స్పందించి తహసీల్దార్‌కు సమాచారం అందించగా రెవెన్యూ అధికారులు వెళ్లి అట్టి పనులను నిలిపివేశారు. దీనిపై విచారణ కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా, ప్రభుత్వ భూమి కావడంతో కొంతకాలంగా ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ భూమిపై కన్నేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని భూమిని కాపాడాలని, పాలకవర్గం, గ్రామస్తులు కోరుతున్నారు.

అక్రమంగా మొరం తవ్వకాలు



రేపాకలో చేపడుతున్న మొరం తవ్వకాలు



రూపురెడ్డిపల్లిలో..

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలం రేపాకలోని పుల్లయ్యకుంటలో కొంత మంది మొరం తవ్వకాలు అక్రమంగా చేపడుతున్నారు. ట్రాక్టర్ యాజమానులు, జేసీబీతో వారం రోజులుగా కుంటలోని మొరాన్ని గ్రామంలోని పలు చోట్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే రూపురెడ్డిపల్లి శివారులో గల సమ్మయ్యకుంట గంగరావి చెరువులో కూడా మట్టి అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా ఇష్టారీతిన మొరం తవ్వకాలు చేపట్టడంతో కుంటలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడుతుండడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయని పలువురు వాపోతున్నారు. వర్షాకాలంలో గుంతలు ఏర్పడక మత్స్యకారులు, పశువులు గుంతల్లో పడి మృత్యువాత పడే ప్రమాదం ఉంది. కావున సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మొరం తవ్వకాలను నిలిపేయాలని పలువురు కోరుతున్నారు. అక్రమ మొరం తవ్వకాలపై ఇరిగేషన్ బోర్డు ఏఈ చందుని వివరణ కోరగా పుల్లయ్య కుంటలో అక్రమ తవ్వకాలపై ఎలాంటి సమాచారం అందలేదని, ఇకపై అక్రమ తవ్వకాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

‘కంటి వెలుగు’ పేదలకు వరం



మొగుళ్లపల్లి: కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

మొగుళ్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం పేదలకు వరమని జెడ్పీటీసీ జోరుక సదయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పంచాయతీలో వైద్యాధికారిని నాగరాణి, నవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేయడం జరుగుతుందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, సర్పంచ్ గడ్డం శ్రీనివాస్, ఎంపీటీసీ రోంటాల రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి దివ్య, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



పలిమెలలో..

పలిమెల: మండలంలోని దమ్మూరులో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ చుక్కమ్మ, ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జగదీష్, సూపర్‌వైజర్ నిర్మల మేరీ, కార్యదర్శి మదన్, ఏఎన్‌ఎంలు పుష్ప, శ్రీలత, ఆశలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మైనార్టీల సమగ్రాభివృద్ధికి కృషి

శాయంపేట: మైనార్టీల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తెలిపారు. మండల కేంద్రంలోని మదీనా మసీదులో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత పాలకులు ముస్లింల సంక్షేమానికి విస్మరించి స్వార్థ పాలన సాగించారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక ముస్లింలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ విద్యార్థుల కోసం ప్రత్యేక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అనంతరం పేద ముస్లింలకు రంజాన్ తోఫాలు, లబ్ధదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తొలుత ముస్లిం మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, సర్పంచ్ రవి, ఉపసర్పంచ్ సుమన్, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, ఆర్‌ఐ శరత్‌కుమార్ ఉన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

శాయంపేట: ఐక్యతతో ఉంటేనే సమస్యలు పరిష్కారమౌతాయని టీఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య తెలిపారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో సోమవారం నిర్వహించిన పద్మశాలీ కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పద్మశాలీ కులస్తులు విద్య, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లో రాణించేలా ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం పది మంది సభ్యులతో మండల అడహక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా వావిలాల వేణుగోపాల ప్రసాద్, కో కన్వీనర్‌గా కందగట్ల ప్రకాశ్, సభ్యులుగా సామల మధుసూదన్, భిక్షపతి, పల్నాటి జలంధర్, దుంపేటి రమేష్‌ను ఎన్నుకున్నారు.

ఎల్‌ఓసీ అందజేత



మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి గ్రామానికి చెందిన తిప్పనపల్లి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లయ్య ఆర్థికంగా ఆదుకోవాలని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధును కోరాడు. స్పందించిన పుట్టమధు సీఎం సహాయనిధి ద్వారా రూ.3 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఈ మేరకు జెడ్పీ చైర్మన్ ఆస్పత్రి వ్యక్తిగత సహాయకుడు బాధితుడికి ఎల్‌ఓసీ పత్రం అందించారు.

‘ఉపాధి’ పనులను వినియోగించుకోండి

శాయంపేట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) కింద చేపడుతున్న పనులను జాబ్ కార్డ్ కలిగిన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ సూచించారు. మండల కేంద్రంలోని నల్లకుంట్ల చెరువులో చేపట్టిన పూడికతీత పనులను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు ఉపాధి కల్పించేలా పనులు చేపడుతోందని చెప్పారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ నిబంధన మేరకు ఉదయం వేళల్లోనే పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో తాగునీటి, ఇతర వసతులు కల్పించాలని అధికారులను, ప్రభుత్వాన్ని సుమన్ కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రేణికుంట్ల సదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దైనంపల్లి వసంత, సీనియర్ మేట్ పాపయ్య, మారపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ



మహదేవపూర్: కిట్లను అందజేస్తున్న జెడ్పీటీసీ



గోవిందరావుపేటలో..

మహదేవపూర్: మండలంలోని ముస్లింలు త్వరలో రాబోయే పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని తహసీల్దార్ శంకర్, జెడ్పటీసీ గుడాల అరుణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన రంజాన్ కిట్లనుమండల కేంద్రంలోని జమా మజీద్‌లో సోమవారం అందించారు. సుమారు 300 మంది మహిళలకు అందించినట్లు తహసీల్దార్ తెలిపారు.

ములుగు రూరల్(గోవిందరావుపేట): రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగను పరస్కరించుకొని ముస్లింలకు కానుకలను అందిస్తుంది. ఈ మేరకు గోవిందరావుపేటలో రంజాన్ కానుకలను డిప్యూటీ తహసీల్దార్ జరుపుల మమత ఆధ్వర్యంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర మాసం రంజాన్ పండుగను ముస్లింలు ఆనందంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ బాబర్, రెవెన్యూ అధికారులు రాజేందర్, సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపొదలో సూచిక బోర్డు



తుమ్మపొదలో ఉన్న సూచిక బోర్డు

చిట్యాల: టేకుమట్ల నుంచి చిట్యాలకు వస్తున్న ప్రధాన రోడ్డు పక్కన 11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు ఏర్పాటు చేసిన సూచిక బోర్డు తుమ్మలపొదలో ఉంది. కల్వర్టు కోసం ఏర్పాటు చేసిన సూచిక బోర్డు తుమ్మపొదలో ఉండడం మూలంగా వాహనాదారులకు కనబడడం లేదు. అలాగే రోడ్డుకు ఇరువైపులా తుమ్మలపొదలు ఉండడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డుకు ఇరువైపుల ఉన్న తుమ్మపొదలను తొలగించాలని వాహనాదారులు కోరుతున్నారు.

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి



మహాముత్తారం: సమ్మె నోటీస్ అందజేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

మొగుళ్లపల్లి: తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణవేణికి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. తమ నాలుగేళ్ల ప్రొబేషన్ కాలంను సర్వీస్ కాలంగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో తమ పాత్ర ఎంతో ఉందని, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న తమను ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి మౌనిక, కార్యవర్గ సభ్యులు మమత, మౌనిక, శారద, అన్వర్, హేమంత్ ,శిరీష ,దుర్గ భవాని, నాగార్జున, శ్రావణి, సుమత, ఇంద్రసేన, సునీల్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషన్ గడువు పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుంచి రెగ్యులరైజ్ ఉత్తర్వులు వెలువడనందున సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ నెల 28వరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే అదే రోజు నుంచి సమ్మె చేయనున్నట్లు ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



మొగుళ్లపల్లిలో..



చిట్యాలలో..

చిట్యాల: నాలుగు సంవత్సరాలుగా గ్రామాల్లో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ రామకృష్ణకు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వినోద్ రెడ్డి, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న జక్కు రాకేశ్

కాటారం: మండలంలోని ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని మద్రిపల్లి గ్రామానికి చెందిన గడ్డం చంద్రక్క ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్ సోమవారం పరామర్శించారు. చంద్రక్క చిత్రపటం వద్ద పూల మాలవేసి నివాళులర్పించారు. మండల నాయకులు ఊర వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వంగల రాజేంద్రాచారి, క్రాంతి, రవి, వినోద్ ఉన్నారు.